## ఆత్మసంబంధమైన కట్టడపు రాయి నెం. 121

# సహజమైన మనిషి మరియు ఆత్మసంబంధమైన మనిషి

## (The Natural and the Spiritual Man)

1 కొరింథీ2:6,16..."ఒక మనుష్యుని సంగతులు అతనిలో నున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? అలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియదు. దేవుని వలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్ద నుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మసంబంధమైన సంగతులను ఆత్మసంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము. ప్రకృతి సంబంధమైన మనుష్యుడు దేవుని ఆత్మ విషయములను అంగీకరింపదు, అవి అతనికి వెట్టితనముగా ఉన్నవి, అవి ఆత్మానుభవము చేతనే వివేచింపదగును గనుక అతడు వాటిని గ్రహింపజాలదు. ఆత్మసంబంధమైన వాడు అన్నిటిని వివేచించును గాని అతదేవని చేతనైనను వివేచింపబడడు. ప్రభువు మనస్సును ఎరిగి ఆయనకు బోధింపగల వాడెవడు? మనమైతే క్రీస్తు మనస్సు కలిగివారము".

లేఖనముల నుండి అదెంతో తేటగా యున్నది, అదేమనగా ఏ మనిషి తనకై తానుగా దేవుని నుండి వినలేదు, ఆ సామర్థ్యము దేవుడు అతనికి ఇవ్వవలసియున్నది. మత్తయి 16:7 అందుకు యేసు–సీయోను, బరోనా నీవు ధన్యుడవు, పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలుపర్చినేగాని నరులు నీకు బయలుపర్చలేదు". ఈ వచనములన్నిటినీ ఏకముగా చేసి మనము చూసినపుడు, అక్కడ ఒకే ఒక గుంపు ప్రజలు "న్నారు, మరియు ఆ ప్రత్యేకమైన గుంపు ప్రజలే, ప్రతి యుగములో ఆత్మ ఏమి చెప్పుచున్నాడో దాన్ని వినుటకు సామర్థ్యం గలవారు. ప్రతి యుగమునకు ప్రత్యక్షతను స్వీకరించువారే ఒక ప్రత్యేకమైన గుంపువారు. ఆ గుంపు దేనివారై యున్నారు, ఏలయనగా దానిని వినలేని వారు దేవుని వారు కాదు (యోహాను 8:42,44), ఆ గుంపువారు ఆత్మ ఏమి చెప్పుచున్నారో వింటారు. మరియు దాని

యొక్క ప్రత్యక్షతను స్వీకరిస్తారు. వారే 1 కొరింథీ 2:6,16లో ఉ ఎదహరింపబడిన గుంపుయై యున్నారు. వారు దేవుని యొక్క ఆత్మ ద్వారా వారు ప్రభువైన యేసుక్రీస్తు శరీరములోనికి బాప్తీస్మము పొందియున్నారు. (1 కోరింథీ 12:13), వారు పరిశు ద్ధాత్మతో బాప్తిస్మము పొందియున్నారు. (1)

సహజమైన మనిషి, జ్ఞానము ద్వారా, తాను సాధించిన దానివైపు వెనుకకు చూస్తాడు. అదే సైన్సు, ఇదివరకటి సృష్టిలో దేవుడు ఏమిచేసియున్నాడో వారు చూస్తారు. వారు బయటకు వెళ్ళి, మట్టి పెల్లలను ఏరుకొంటారు, మరియు రాళ్ళ ముక్కలను, శిలాజములను మరియు మూలములను తీసుకొని, వాటిని ఏకముగా ముడివేస్తారు. చూడండి, ఆ పురోగతి మీద, వారు దేవుడు చేసినదానిని తీసుకొని, దాని అసలైన స్థితినుండి వంకరగా చేయుచున్నారు. మరియు సృజించబడినదాని నుండి, అతడు జీవించుటకు గృహములను మరియు అలాటివి. చేసుకొని అతనియొక్క రాజ్యమును కొంచెము మెరుగైనదానిగా చేసికొనుచున్నాడు. అది మనిషి ద్వారా సహజమైన పురోగతి.

కాని దేవుడు ఆత్మసంబంధమైన పురోగతిలో, ముందుకు వెళ్ళుచున్నాడు. వెనుకకు వెళ్ళుటలేదు. అతడు ముందుకు వెళ్ళుచున్నాడు, వాక్యములోనికి చూచుచున్నాడు. మరియు ఇంకనూ రాని కార్యముల యొక్క వాగ్దానములను, ఆత్మసంబంధమైన ప్రత్యక్షతల కొరకు, దేవుడు వాగ్దానము చేసిన ఆత్మీయకార్యములు ప్రత్యక్షత కొరకు నమ్ముచున్నాడు. అవి ఎ నెరవేరుటను అతడు చూస్తాడు. సృష్టిలో వివిధమైన వాటిని శాస్త్రవేత్త తీసుకొని అతని పరిశోధనాశాలలో మనిషికి సహాయపడుటకు అతడు పనిచేసినట్లుగా ఆత్మసంబంధమైన మనిషి దేవుడు వాగ్దానం చేసినదానివైపు చూస్తున్నాడు అది ఇంకనూ ఎన్నడూ సృజించబడి యుండలేదు. (2 కొరింథీ 3:18) ప్రకృతి సంబంధియైన మనిషి వెనుకకు చూస్తాడు. ఆత్మసంబంధియైన మనిషిముందుకు చూస్తాడు.

ఆ విధంగానే, వారు సంఘములో దానిని కలిగియున్నారు. ప్రకృతి సంబంధియైన సంఘసభ్యుడు కాల్విన్, నాక్స్, సాంకీ, ఫిన్నీ, ఏమి చెప్పాడో దానివైపు వెనుకకు చూస్తాడు. అది మంచిదే, కానీ అదివారి దినమునకై ఉన్నది. మనము

మరొకదాని కొరకు ముందుకు చూచుచున్నాము. ఆ వాగ్దానము అతిగొప్పది మరియు ఉన్నతమై యున్నది. అదే దేవుడు వాగ్దానము చేసియున్నది. సైన్సు వెనుకకు వెళ్ళి దానిని పైకి తీసుకుంటుంది. మనమైతే ముందుకు ప్రభువు యొక్క వాక్యములోనికి వెళ్ళి, దేవుడు ఏమి సాధించాడో దానిని కనుగొంటాము.

గమనించండి, ప్రకృతి సంబంధియైన మనిషి వెనుకకే లెక్కిస్తాడు. నేను చెప్పినట్లుగా అతడు వెనుకచేసిన కార్యములు. అతడు వెనుకకు లెక్కిస్తాడు. నేను చెప్పినట్లుగా అతడు వెనుక చేసిన కార్యములు. అతడు వెనుకకు లెక్కిస్తాడు. అతడు లెక్కింపును గమనించండి "పది, తొమ్మిది, ఎనిమిది, ఏడు, ఆరు, ఐదు, నాలుగు, మూడు, రెండు, ఒకటి, సున్నా!" చూడండీ, అతడు వెనుకకు వెళ్ళి (క్రిందికి లెక్కించు) లెక్కించటం ప్రారంభిస్తాడు. (2)

మన దేహములు పంచేంద్రియములు ద్వారా నియంత్రణ చేయబడతాయి. అది సత్యమని మీలో ఎంతమందికి తెలుసు? జ్ఞానేంద్రియములు చూచుట, రుచిచూచుట, స్పర్శ, వాసన చూచుట మరియు వినుట, అది భౌతికమైన మనిషిని నియంత్రణ చేస్తుంది. ఇప్పుడు, అక్కడ లోపల మరొక మనిషియున్నాడు, అదే విశ్వాసపు మనిషి, ఆత్మ (2 కొరింథీ 4:13) అతనికి 2 జ్ఞానేంద్రియాలు ఉన్నాయి. వాటిలో ఒకటి విశ్వాసము మరొకటి అవిశ్వాసము. (3)

కొన్ని క్షణముల క్రితము సైన్సు యొక్క అంశము మీద నేను ఆలోచనచేయు చున్నాను. మరియు నేను, సైన్సు గురించి ఆలోచిస్తూ ఎలా వారు సహజమైన మనిషిని తీసుకొని, సహజమైన మనిషి పడిపోయినప్పటి నుండి అతడు ఏమి చేసియున్నాడో పరిశోధన చేసి యున్నారు. మరియు ఆత్మసంబంధమైన మనిషి ఎంత చిన్న పురోగతితో దేవుడు రాజ్యము లోనికి వృద్ధి చెందుచున్నాడో, సహజమైన తన కన్ను చూడలేని అదృశ్యమైన దానిలోనికి వెళ్ళి, ఆకాశములో నుండి ఒక అణువును క్రిందకు లాగి మరియు అణువును "2" గా విభజిస్తాడు, అది మానవుని జీవితాన్ని నాశనం చేస్తుంది. సహజమైన మనిషి దేవుని గూర్చి ఏమియూ ఎరుగలేదు, అతడు మార్పుచెందితే తప్ప దేవుని గూర్చి ఏమియూ తెలుసుకోలేదు. అప్పుడు అతని యొక్క ఆత్మ సహజాతీతమైన దానితో సజీవమవుతుంది... భౌతికమైన

పరిధిలో అతడు దానిని చేయగలిగినట్లైతే, తప్పక దేవుని యొక్క మనిషి ఏమి చేయుచున్నాడు? మై, స్నేహితులారా, సంఘము ఎంతో దూరంగా వెనుకబడి యున్నది. దేవుడు తన సంఘమునకు పైకి ఎత్తాలని మనం ప్రార్థన చేద్దాము. సహజమైన మానవుడు, సహజమైన నిధులతో, తమ్మును తాము క్రైస్తవులమని పిలుచుకొను ప్రజలకంటే గొప్ప ఫలితములను పొందుచున్నాడు. అదృశ్యమైన దానిలోనికి మనము నెట్టుకొని వెళ్ళదాము! (లూకా 16:16) 2 రోజులు 6:14, 17). దీవెనలన్నీ నీవే అయి యున్నవి: అవి నీ కొరకే. (4)

భౌతికమైన మనిషి పంచేంద్రియములు మాత్రమే కలిగియుండవచ్చు. కానీ ఒక విశ్వాసి, అతడు దేవుని కలుసుకొన్నపుడు అతడు భిన్నమైన దానిని పొందుతాడు; అది నీడలకు పైగా అతనిని పైకెత్తు ఒక అతీతమైన జ్ఞానేంద్రియమైయున్నది. అసాధ్యమైనవి నెరవేరునట్లుగా అతడు దానిని నమ్మునట్లుగా అది చేస్తుంది (ఎఫెసీ 3:20, 21). అవి ఇంకనూ నెరవేరతాయని అతడు నమ్ముతాడు, కారణము దేవుడు ఆరీతిగా చెప్పియున్నాడు. ఒక మనిషి దేవునిని కలుసుకున్నపుడు అక్కడ ఏదో సంభవిస్తుంది. (2 కొరింధీ 5:17) (5)

లోపలయున్న ఆత్మసంబంధమైన మనిషి, అతనికి నీవు సరియైన దారిని ఇచ్చినట్లైతే, అతడు నిన్ను ఎక్కడో ఒక చిన్న పరిచర్యనొద్దకు తప్పక నడిపిస్తాడు. అక్కడ ఎక్కువమంది ప్రజలు లేరు, కానీ అక్కడ సజీవుడైన దేవుని ఆత్మయున్నది. ఏలయనగా బాహ్యపురుషుడు జ్ఞానయుక్తమైన దానిని మనస్తత్వశాస్త్రమును భుజిస్తాడు. కానీ అంతరంగ పురుషుడు దేవుని వాక్యం మీద భుజిస్తాడు (మత్తయి 4:4), (6)

నేను వారికి ప్రభువును హాజరుపర్చాలని ప్రయత్నము చేయుచున్నాను. ఆ సహజమైన మనిషి సహజమైన వాటినే చూస్తాడు. మరియు అక్కడ, ఆత్మ సంబంధమైన విషయములు జ్ఞానయుక్తమైన దానికి ఎంతో వ్యతిరేకముగా వున్నాయి, అతడు దానిని గ్రహించలేదు. మరియు ప్రభువా, నికోదేముతో చెప్పినది నీవై యున్నావు, ఒక మనిషి తిరిగి జన్మిస్తేనే కానీ, అతడు దేవుని రాజ్యమును కనీసము గ్రహించలేడు (యోహాను 3:3, 15). (7)

అహరోను ఎందుకు తన రొమ్ముపైయున్న దట్టీపై ఆ పితరులైన ప్రతి ఒక్కరి పుట్టుక రాయిని కలిగియున్నాడు? (నిర్గమ 28:15, 30; సంఖ్య 27:18, 21;

1 సమూయేలు 28:6; లేవీ 8:1,13). ఆ తల్లులు వారి యొక్క ఉచ్ఛారణను యిచ్చుట వైపు చూడండి. ఆ తల్లులు, ఆ హెబ్రీ స్త్రీలు, వారి ప్రసవవేదనలో పిల్లలు జన్మించు చుండగా వారు ఉచ్ఛరణను యిచ్చుచున్నారు. అది వారి పేరును వుంచినది; అది వారి జన్మను చెప్పినది; అది వారిని జన్మభూమిలో వుంచినది; మరియు వారిని పైకి నిత్యత్వమునకు ఉంచినది. ఖచ్చితముగా. మరియు అపుడు యాకోబును చూడండి, అప్పుడు అతడు అక్కడ చనిపోవుచుండగా, అతడు తన హస్తములను పితరులపై వుంచి దీవించియున్నాడు, ఖచ్చితముగా వారు ఎక్కడ వుంటారో వారికి చెప్పుచున్నాడు. అది ఖచ్చితముగా వారు ఎక్కడ వుంటారో వారికి చెప్పుచున్నాడు. అది ఖచ్చితంగా వారియొక్క పేరు ప్రకారము, ఖచ్చితముగా వారియొక్క పుట్టుక ప్రకారము, నిశ్చయముగా, అది నీతోను ఏదో చేయుటయైయున్నది.

ఇప్పుడు అది నీ యొక్క జన్మదారియై యున్నదిబీ అదే నీవు ఏమైయున్నావో అదే, ఒక ప్రకృతి సంబంధియైన మనిషి లేక ఒక ప్రకృతి సంబంధియైన స్త్రీ కాని నీవు తిరిగి జన్మించినప్పుడు అది బయటవున్న మనస్సాక్షి కాదు, ఆ బయట వున్నది నీవు చూచుట, రుచిచూచుట, స్పర్శ, వాసనచూచుట, మరియు తినుట, కానీ నీవు లోపల ఏమైయున్నావో నీవు అదే నిజముగా అయి వున్నావు. ఇప్పుడు, ఈ బయట, సాతాను నిన్ను శోధించి ప్రతి దారిగుండా నిన్ను ఇక్కడ గుద్దుతాడుబీ కానీ అంతరంగములో, వాడు దీనిని చేయలేదు, నీవు వాడిని చేయనిస్తే తప్ప, ఏలయనగా ఈ లోపల నీవు విశ్వాసమును కలిగియున్నావు, మరియు విశ్వాసము బయట వున్న మనః సాక్షి నుండి రాదు, అది తర్కిస్తుంది.

కానీ అక్కడ లోపల విశ్వాసములో తర్కములేదు. నీవు దానిని దేవుని నుండి పొందావు, మరియు అది అక్కడ వున్నదని నీకు తెలుసు. (మార్కు 11:22), అది ఎంత తప్పుగా కనబడినప్పటికి నేను లెక్కచేయను, అది యింకను సరిగా యున్నదని నీవు ఎరిగియున్నావు; అది యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడుయై యున్నది. చూడండీ? అక్కడ ఏదియూ " దానిని బాధించలేదు ఏది దానికి బోధించబోవుటలేదు; అది తిన్నగా ముందుకు వెళు చున్నది. ఇబ్బంది అనగా దానికి ఏమీకాదు; అది తిన్నగా దానిగుండా దిగి లాగుకుంటూ వెళ్ళుతుంది. ఏలయనగా అది వాక్యమై యున్నది. ఏలయనగా వాక్యము ఖడ్గమైయున్నది (ఎఫెసీ 6:17), మరియు వాక్యము

నరికివేస్తుంది. వాక్యము ప్రతిదాని నుండి స్వేచ్ఛగా దానికై అది నరికి వేస్తుంది. మీరు చూడండీ? ఆ వాక్యమును పట్టుకొనుటకు విశ్వాసపు హస్తము కావాలి. (8) నిజముగా తిరిగి జన్మించిన విశ్వసుల యొక్క కుమారులు మరియు కుమార్తెలు రక్షించబడతారా?

లేదు, సోదరుడా లేదు, నిశ్చయముగా వారు రక్షించబడరు. చూడండీ, ఈ మాటపై డేవిడ్ డూప్లెసిస్ మాలను నేను తీసుకొనునట్లుగా; "దేవునికి మనవళ్ళు లేరు. కేవలము కుమారులు మరియు కుమార్తెలు" చూడండీ, వారి తల్లి మరియు తండ్రి ఖచ్చితముగా ఆత్మ ద్వారా తిరిగి జన్మించునట్లు వారును తిరిగి జన్మించవలసి యున్నది. (యోహాను 3:5) చూడండి? అదే ఒక మనిషిని నూతనవ్యక్తిగా చేస్తుంది, ఏలయనగా అతడు తిరిగి జన్మించియున్నాడు, తిరిగి పుట్టాడు. అతని యొదటిజన్మ అతనిని భూమిమీదకు, ఒక సహజమైన మనిషిగా తెచ్చిందిబీ అతని యొక్క రెండవజన్మ, ఒక ఆత్మసంబంధమైన పరలోకపు మనిషిగా అతనిని తెచ్చింది, చూడండి? అది అతనిని మార్చివేసినది, అతని ఆత్మను, అతని బయట మనస్సాక్షిని కాదు, అతని బయట జీవినికాదు, అతని పంచేంద్రియములను కాదు; అతడు ఇంకా స్పృశిస్తారు. వాసనచూస్తారు, రుచిచూస్తారు, వింటారుబీ కాని అతని యొక్క అంతరంగపు భాగములు, అతని కోర్కెలు, అతనిని ఏది నడిపిస్తుందో, అది దేవుని వైపు మారియున్నది. (హెబ్రీ 10:2).

ఇప్పుడు, గుర్తుంచుకోండి, అదే ఒకేవిధముగా సంభవించగలదు, అది ఇలా యుంటుంది; రోమా శతధిపతికాలములో సరిగ్గా యున్నట్లుగానే (అ?కా? 16:16-34). పౌలు మరియు సీల, ఆరోమీయునికి చెప్పారు, అతడు కత్తిదూసి తన్నుతాను చంపుకొనుటకు ప్రయత్నించుచుండగా, కారణము దేవుడు ఆ చెరసాలను భూకంపముతో కదిలించి వేశాడు: అతడున్నాడు, "నీకు నీవు ఏ హానియు చేసికోవద్దు. మేమంతా ఇక్కడే యున్నాము. లెమ్ము అతడు ఏమిచేయాలో తెలుసుకొనగోరాడు. అతడన్నాడు, "లేచి ప్రభువు నామమును బట్టి ప్రార్థించి, బాప్తిస్మము పొందుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షణపొందుతాడు. మరొకమాటలో, "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము, అప్పుడు నీవును నీ యింటి వారును రక్షణ పొందుదురు". ఇప్పుడు, ఎలా? నీవు నమ్మియున్నట్లుగా నీ యింటివారును నమ్మినపుడు. చూడండి?

నీవు ప్రార్థనచేసి నీ పిల్లలను దేవునికి అప్పగించుము, వారు రక్షించబడతారని నమ్ముతూ, దేవునిని పట్టుకొనియుందుము. (9)

'మనకు నేర్పించబడినట్లుగా, ఈ భూసంబంధమైన గృహమును తాకుటకు దేవుడు మనిషికి అయిదు పంచేంద్రియములను ఇచ్చియున్నాడు; మరియు ఆ పంచేంద్రియములు ఏమనగా: చూచుట, రుచిచూచుట, స్పర్శ, వాసనచూచుట, వినుట ఆ అయిదు పంచేంద్రియములు భౌతికమైన మనిషి ఎరిగియున్నవి. మరియు అవి మంచివై యున్నవి, ఈ పంచేంద్రి యములలో ఒకటి పనిచేయునపుడు, మనము పనిచేయ లేము లేక సాధారణ జీవితమును, జీవించలేము. నీయొక్క చూపు, వినికిడి, స్పర్శ, వాసన లేక రుచిచూచుట, అవిలేకుండా ఎ మనము మామూలుగా యండలేము. అక్కడ ఏది తప్పిపోయినా, మన జీవితములోని ఏ భాగమైనా, అప్పుడు మనము తాకలేము, ఆ ఇంద్రియము పనిచేయకుడా, అవి మంచివి. మరియు ఉ పయోగకరమైనవి మరియు దేవుని ద్వారా అవి మనకు ఇవ్వబడియున్నవి.

దేవుడు ఆ జ్ఞానేంద్రియములను ఇచ్చియున్నాడు, కాని అవి నీకు ఒక వరముగా ఇవ్వబడియున్నవి. మరియు నీవు దేనికి ఈ ఇంద్రియములను లోపరుస్తావో, అది దానిపై ఆధారపడియున్నది, మరియు ఆ మార్గములోనే నీ జీవితము నియంత్రణ చేయబడుతుంది; నీవు ఆ పంచేంద్రియములను ఎలా లోపరుస్తావో ఆ విధానములో నీ జీవితము ఉంటుంది. తె॥త॥దారుడు, నీవు ఏమీ చేస్తావో, నీవు ఏమి వింటావో, నీవు నీమి రుచిచూస్తావో, ఏమి వాసన చూస్తాడో, లేక స్పృశిస్తావో, ఆ పంచేంద్రియములు దేనికి లోపరచబడతాయో దాని ప్రకారము అవి నిన్ను ఏలుతాయి. (10)

ఇప్పుడు, మన నిత్యత్వపు గమ్యము మనము ఏమి చూస్తామో, ఏమి వింటామో అనే దానిపై మొత్తముగా నిర్ణయించబడలేదు, కాని అది మనము చూసేవాటిపై, మనము వినే వాటిపై ఏవిధమైన వివేచనను కలిగియున్నాము అనేదానిపై నిర్ణయించ బడుతుంది. (11)

మనము ఈ అయిదు పంచేంద్రియములు కలిగియుండుటనుబట్టి దేవునికి కృతజ్ఞులమై యున్నాము, అయితే ఈ పంచేంద్రియములు నిన్ను నడుపుటకు ఏ కారణములుగాను. ఇవ్వబడలేదు. భూసంబంధమైన తాకుదలకు అవి నీకు ఇవ్వబడి యున్నాయి. కానీ నీకు అక్కడ అరవ జ్ఞానేంద్రియము ఇవ్వబడియున్నది, మరియు

ఆరవ జ్ఞానేంద్రియము క్రైస్తవునికి మాత్రమే ఇవ్వబడింది. నీవు ఒక క్రైస్తవుడిగా మారువరకు, ఈ ఆరవ జ్ఞానేంద్రి యమును నీవు కలిగియుండలేవు. ఆ విధానము ద్వారా మాత్రమే నీవు ఎన్నడైనా దానికంటే ఎక్కువగా, ఈ భౌతికమైన, సహజమైన వ్యక్తి కలిగియుండగలదు. అయితే, ఈ ఆరవ జ్ఞానేంద్రియము, విశ్వాసముగా ఒక క్రైస్తవునికి బాగా తెలిసియున్నది (2 కొరింథీ 4:13). అది ఒక్కటే నిన్ను నడిపించేది మరియు పాలించేది, మరియు అది ఇతర ఇంద్రియముల కంటె ఉన్నతమైనది. అది అతడు పంచేంద్రియములకంటే ఉన్నతమైనది.

ఇప్పుడు, ఆరవ జ్ఞానేంద్రియాన్ని మనము పొందుకున్న కారణమున, ఇక పంచేంద్రియాలు ఇక ఎంతమాత్రము మంచివి కావని నేను చెప్పను. అవును. అవి వున్నాయి. ఆ పంచేంద్రియాలు దేవుని ద్వారా నీకు ఇవ్వబడ్డాయి, మరియు అవి వాడవలసియున్నది. అయితే పంచేంద్రియములు దేవుని వాక్యమునకు విరుద్ధముగా ప్రవర్తిస్తే, అప్పుడు అవి. అబద్దమాడుతున్నాయి.

ఇప్పుడు, ఆవర జ్ఞానేంద్రియము అబద్ధమాడలేదు. అది అతీతమైన జ్ఞానేంద్రియము.

ఆ అతీతమైన జ్ఞానేంద్రియమే పరిశుద్ధాత్మ, అదే నీలో నివశించు దేవునియొక్క విశ్వాసమై యున్నది (గలతీ 2:19-20), నీ యొక్క అయిదు పంచేంద్రియములను, ఆరవ జ్ఞానేంద్రియమునకు లోపరచినట్లైతే, ఆ యితర జ్ఞానేంద్రియములన్నిటిని, ఆ అతీతమైన జ్ఞానేంద్రియమును క్రిందకు తెచ్చి, అది నిన్ను నడుపుతుంది. ఏలయనగా ఆత్మసంబంధమైన మనిషి సహజమైన మనిషికి ఎంత ఎత్తుగా యున్నాడో, అది సహజమైన జ్ఞానేంద్రియమునకు అంత ఎత్తుగాయున్నది. సహజమైన మనిషికి అతని పంచేంద్రిమయులకు, ఆకాశములు ఎంత ఎత్తుగా ఉన్నతముగా యున్నవో, అది అంతదూరముగా పైనున్నది. నీవు చూడలేని వాటిని నీవు నమ్మునట్లు అది చేస్తుంది. ఎన్నడైనా నీ పంచేంద్రియములు తలంచనివాటిని, నీవు తలంచు నట్లు అది చేస్తుంది. దయ్యము ఈ పంచేంద్రియములలో ప్రవేశించి నీతో అబద్ద మాడగలడు, కాని ఆ అతీతమైన జ్ఞానేంద్రియమును వాడు తాకలేదు. వాడు దానిని అందుకోలేనంత దూరములో ఆదియున్నది. అది దేవునియొద్ద నుండి వస్తుంది. అది విశ్వాసము అని పిలువబడుతుంది. విశ్వాసమే ఆ గొప్పకార్యము. (10)

ప్రజలు ఎందుకు అరుస్తున్నారో ఒక మనిషి అర్థము చేసికొనలేదు, ఒక మనిషి యొక్క భాష మారి, అతడు ఎందుకు భాషలతో మాట్లాడుచున్నాడో ఒక మనిషికి అర్థము కాదు. ఒక మనిషి కన్నుల పైకి ఎలా దేవునియొక్క మహిమ దిగివచ్చి, అతడు ఎలా దర్శనము చూస్తాడో, ఫలానా కార్యములు మనిషికి చెప్పి, అతడు ఏమిచేయాలో, ఎలా చెపుతాడో ప్రకృతిసంబంధియైన మనిషి చూడలేదు; పలానా కార్యములు సంభవించ బోవుచున్నవని వారికి చెపుతాడు, మరియు జరుగబోవు సంగతులను నిర్ణయిస్తాడు. సహజమైనమనస్సు దానిని గ్రహించుటకు ప్రయత్నము చేస్తుంది, "భలే, అతడు ఏమి చేశాడు?" లేక, ఎలాటి తమాషాను అతడు వాడుతున్నాడు? ఎలాంటి ఎత్తుగడను అతడు కలిగియున్నాడు? ఒక మనిషి భాషలతో మాట్లాడు చుండగా, మరియు మరొకరు దానికి అర్థము చెప్పుచు, శరీరము లోని ఒక ప్రత్యేకమైన వ్యక్తికి, వారు ఏమిచేసియున్నారో, వారు ఏమిచేయరాదో చెప్పుచున్నప్పుడు (1 కొరింథీ 12:4-11; 14:10-16), వారు అది ఒకరకమైన తమాషా అనుకొంటారు. "వారి మధ్యలో ఏదో అతకబడియున్నది".

ఆ మనిషి తిరిగి జన్మించువరకు వారు దానిని గ్రహించలేరు. తరువాత అతడు తిరిగి జన్మించినపుడు, అప్పుడు అతడు సహవాసపు వరుసలోయున్నాడు, ఏలయనగా అతడు ఒక నూతన సృష్టియై యున్నాడు. ఆ పాత సందేహపు, అనుమానపు గుణము అతనిలో చనిపోయినది. ఇప్పుడు అతడు ఒక నూతనసృష్టియై యున్నాడు (2 కొరింథీ 5:17: గలతీ. 6:14-15)

గమనించండి, నీవు తప్పక తిరిగి జన్మించాలి, మరియు నీవు తిరిగి జన్మించినపుడు, విశ్వాసము లేకుండా నీవు తిరిగి జన్మించలేవు. అది సత్యము. అన్నిటికి విశ్వాసము పునాదియై యున్నది (2 పేతురు 1:5-11).

విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదుకువారికి ఫలము దయచేయు వాడనియు నమ్మవలెనుగదా" (హెబ్రీ 11:6).

పాపమనగా ఏమిటి? అవిశ్వాసము (యోహాను 16:8-11). అక్కడ మనిషిని నియంత్రించు రెండే మూలపదార్థములున్నవి, అది విశ్వాసముగాని లేక అనుమానము గాని, ఆ రెండింటిలో ఏదో ఒకటి. నీ జీవితమును ఏలుటలో వాటిలో ఒక దానిని

నీవు కలిగి యున్నావు. నీవు ఎంత ఎత్తుపైకి లేవగలవో, నీవు ఎంత విశ్వాసమును కలియున్నావో, దానిపై అది ఆధారపడియున్నది. అయితే, మొదట, అది తప్పక విశ్వాసముగా యుండాలి.

ఇప్పుడు, విశ్వాసమనగా నీవు తప్పక నమ్మేది. “విశ్వాసమనగా నిరీక్షించబడు వాటి యొక్క నిజస్వరూపము”, నీవు విశ్వాసమును కలిగియున్నప్పుడు, నీవు దానిని ఇదివరకే కలిగియున్నావు, ఏలయనగా అది విశ్వాసములో బయలుపర్చబడి యున్నది. విశ్వాసమనగా నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమైయున్నది”. హెబ్రీ 11:1, చూడండి, “ఋతువు” “ అది ఏమిటి? అది ఎలాటి ఋజువు? ఒక పరిశుద్ధమైన ఋజువు. (12)

ఇప్పుడు విశ్వాసమనగా దేవుని నుండి ఒక ప్రత్యక్షతయై యున్నది. ఒక్కక్షణము, అక్కడే నేను నిలుపగోరుచున్నాను. అది ఒక ప్రత్యక్షత. ఆయన కృపద్వారా ఆయన నీకు దానిని బయలుపర్చియున్నాడు. అది నీవు చేసినది ఏమీకాదు. నిన్ను నీవు విశ్వాసములోనికి వెళ్ళుటకు పనిచేయలేదు. నీకు ఎన్నడూ విశ్వాసము లేదు. దేవుని కృపద్వారా అది నీకు ఇయ్యబడియున్నది (మత్తయి 16:13, 19), మరియు దేవుడు నీకు దానిని బయలుపర్చాడు. అందుచేత విశ్వాసము ఒక ప్రత్యక్షతయై యున్నది. మరియు సంఘమంతయూ మరియు దేవుని సంఘమంతయూ ప్రత్యక్షత మీద నిర్మించబడింది.

ఒక శ్రోతల ప్రజలగుంపులో, అక్కడ ఒక ప్రార్థనా వరుస వచ్చుచుండగా, నీవు దేనినో కనుగొంటావు....మరియు వారందరూ మంచి ప్రజలేనని, మనమంటాము. అక్కడ కొందరు దానిని నమ్ముటకు కఠినముగా ప్రయత్నము చేస్తారు, దానిలోనికి తమకైతాము పనిచేయుటకు ప్రయత్నము చేస్తారు. కొందరు దానిని ఏమాత్రము చేయరు, మరికొందరు అది దేవుని కృపద్వారా, అది వారికి ఇవ్వబడింది. ఇప్పుడు, అక్కడే బేధమున్నది. అదే దానిని చేస్తుంది. అదే నిజమైన ప్రత్యక్షతయై యున్నది, ఏలయనగా విశ్వాసమనగా దేవుని నుండి వచ్చు ఒక ప్రత్యక్షతయై యున్నది. మొదట అది తప్పక బయలుపర్చబడవలసియున్నది. (13)

విశ్వాసమనగా ఏమిటి? విశ్వాసమనగా అది ఏదో నీకు బయలుపర్చబడి యున్నది; అది యింకా జరగలేదు, అయినా అది జరుగుతుందని నీవు నమ్ముతావు. విశ్వాసమనగా దేవుని చిత్తము యొక్క ప్రత్యక్షతయైయున్నది. కాబట్టి, ప్రత్యక్షత ద్వారా! (14)

Reference:

[1] "Symrnaean Church Age" CAB pg. 139.
[2] "Coutdown" (64-0209), par 36-38, 79-80.
[3] "Diseases and Afflictions" (50-0100), par 49.
[4] "I was Not Disobedint To The Heavenly Vision" (49-0718), par E-7
[5] "And From That Time" (5y1231), par E-27.
[6] "Looking At The Unseen", (58-1003), par. E-14.
[7] "All The Days of Our Life" (59-0612), par. E-36.
[8] "Questions & Answers" (64-0830 M), COD pg. 1083.
[9] "Questions & Answers" (64-0823 M), COD pg. 945.
[10] "A Super Sense", (59-1227M), par 52-57.
[11] "Discerning the Body of the Lord" (59-0812), pg. 4
[12] "The Stature of A Perfect Man" (62-1014M), pg. 17-18.
[13] "Works Is Faith Expressed" (65-1126), par. 105, 117
[14] "The Anointed Ones At The End Time" (65-1705M), par.

Spiritual Building Stone No. 46 (new 2015) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 schomberg, Germany, www.biblebelievers. de There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.

(Bro. Branham in "Conduct-Order-Doctrine", pg. 724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) G.Konduru,
Krishna Dist, A.P., Pin - 521 230.
Cell: 96033 51718.

(First Print: January 2016, 1000 copies)